





## సరదాకి సంతకెళితే

"ఛ.... ఛ.... ఎంత బుద్ధితక్కువైంది! ఇంకెప్పుడూ సంతకి రాకూడదు." అని చెంపలు వాయించుకున్నాడు చంద్రం సంత నుంచి ఇంటికెళ్తూ.

పండగకి అత్తారింటికి వెళ్ళిన చంద్రానికి అతని భార్య సరిగ్గా ఆ రోజు నుంచి మూడు రోజుల పాటు క్యాజువల్ లీవు తీసుకోవడం తీరని నిరాశ కలిగించింది.

వెంకటాపురం మరీ కుగ్రామం సినిమాలు, హోటేళ్ళు లేవు. సరిగదా డెయిలీ పేపరు కూడా దొరకదు. దేనికైనా నాలుగు మైళ్ళు నడిచి ప్రక్కవూరు వెళ్ళాల్సిందే.

రెండు రోజులు రెండు యుగాల్లా గడిచాయి. మూడోరోజు యెటైనా వెళ్ళకపోతే పిచ్చెక్కుతుందేమో ననిపించింది. ప్రక్కవూళ్లో సంత జరుగుతుందని తెలిసి అత్తారింట్లో చెప్పా చెయ్యకుండా కాలక్షేపానికి బయల్దేరాడు.

వ్రతంచెడ్డా ఫలితం దక్కినట్లు వెళ్ళినందుకు మొత్తానికి బాగానే కాలక్షేపం జరిగింది. భోజనం వేళయిందని తిరుగు ప్రయాణం పట్టాడు. నాలుగడుగులు వేస్తే వెంకటాపురం రోడ్డుపట్టి వుండేవాడే!

కాని ఆ కుర్రాడిని చూస్తే జాలి కలిగింది.

నిండా పదహారేళ్లు లేవు ఆ కుర్రాడికి. నలుగురు కలిసి ఎడాపెడా వాయించేస్తుంటే అంతా వినోదం చూస్తున్నారుగాని ఎవరూ పట్టించుకోవడం లేదు.

మనసున్న మనిషి చంద్రం. అంత అన్యాయం సహించలేకపోయాడు. మనకెందుకులే అని ముందుకెళ్ళడానికి అతని అంతరాత్మ అంగీకరించలేదు.

"ఆగండి.... ఆగండి. వాడినలా కొడుతున్నారెందుకు?" అంటూ అడ్డం వెళ్లాడు.

ఆ కుర్రాడొక కే.డి. ఎవరి జేబులోనో

'వాణిశ్రీ'

పది కాగితం కొటేశాడు. అదీ సంగతి.

కాని ఆ కుర్రాడు తను దొంగనికాదనీ, తన కేపాపం తెలియదనీ ఏడుస్తున్నాడు.

"వాడి దగ్గర డబ్బు దొరికిందా?" అన్నాడు చంద్రం.

"పోయిన డబ్బు దొరుకుతుందా? ఎప్పుడో దాచేసి వుంటాడు." అన్నారు ఎవరో.

"అయితే అనుమానంమీద కొడుతున్నారన్న మాట. పది రూపాయల కోసం ఆ కుర్రాడిని గొడ్డునిబాదినట్లు బాదుతున్నారా? అన్యాయం"

"మీకు తెలియదు లెండి బాబూ! వాడే తీశాడు."

"మీకంత నమ్మకం వుంటే కుర్రాడిని పోలీసులకి అప్పజెప్పాలిగాని కొట్టడానికి వీల్లేదు." మొండిగా అన్నాడు చంద్రం.

ఆ కుర్రాడు ఏడుపు ఆపి ఆశగా చంద్రాన్ని చూశాడు తనని రక్షించడానికి దేవుడే దిగివచ్చాడా అన్నట్లు సంతోషించాడు.

కొట్టేవాళ్ళేం తక్కువ తినలేదు.

"నీ కెందుకయ్యా?"

"దొంగోడిని కొట్టక ముద్దెట్టుకుంటారా?"

"ఆయనగారి జేబు కొట్టివుంటే తెలిసొచ్చేది."

"అంత దయగల మారాజువి ఆ పది రూపాయలు ఇచ్చి పుణ్యంగట్టుకోరాదూ!"

తలోకమాట అన్నారు. కొందరు ఎగతాళిగా నవ్వుతుంటే అవమానంతో చంద్రం ముఖం ఎర్రబడింది.

అందరూ ఆశ్చర్యపడేటట్లుగా జేబులో నుంచి పర్సుతీసి, పెళపెళలాడుతున్న సరికొత్త పది కాగితం తీసి వాళ్ళ మొఖాన కొట్టాడు. గజేంద్రుని రక్షించిన విష్ణుమూర్తిలా ఫీలయ్యాడు.

ఆ కుర్రాడు కృతజ్ఞతా భారంతో క్రుంగిపోతూ నమస్కారం చేసి సంతలో కలిసిపోయాడు.

అంతటితో ఆ సంత వదిలిపోతే బాగానే వుండేది. ఈ పాటికి అత్తారింటికి జేరి వుండేవాడు చంద్రం.

వెంకటాపురం రోడ్డు పట్టబోతున్న చంద్రం "ఏయ్! మిషర్." అనే పలకరింపు విని సడన్ బ్రేక్ వేసినట్లు ఆగిపోయాడు. ఇక్కడ తనని పలకరించే వాళ్ళెవరా అని ఆశ్చర్యపోతూ వెనక్కి తిరిగాడు.

అతగాడు చుట్టంగాడు. పక్కంగాడు పోలీస్ హెడ్ నరసయ్య.

### కృత్రిమమైన పిడుగు

పెద్ద వర్షం వచ్చేముందు మెరుపులురావడం, ఉరుములు వినపడడం, ఆ తరువాత పిడుగు పడడం మనకు తెలిసిన విషయమే. జపాను శాస్త్రజ్ఞులు పిడుగు సంభవించే కృత్రిమమైన మార్గాన్ని కనిపెట్టారు. పిడుగు స్వభావాన్ని పూర్తిగా అన్వయం చేసుకొడానికి ఈ శాస్త్ర పరిశోధన చేశారు. పిడుగుపాటువలన మానవుల శరీరంపై కలిగే ప్రభావాన్ని అర్థం చేసుకోడానికి, విరుగుడు కనిపెట్టడానికి ఈ ప్రయత్నం చేస్తున్నారు. దట్టంగా మేఘాలు క్రమ్ముకున్న సమయంలో చిన్న రాకెట్టును ప్రయోగించి ఈ పిడుగును సృష్టించారు. అయితే ఈ 'పిడుగు సంగతి' అర్థం కావాలంటే యింకా చాలా ప్రయోగాలు చేయవలసివున్నది.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషదం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Jeevan kalyan (B.B-8)
P.O. KATRI SARAI (GAYA)

"వాడికీ, నీకూ కనెక్షన్ ఏంటి?" అని ప్రశ్నించాడు లాఠీ వూపుతూ.

వాడెవడో చంద్రానికి ఒక పట్టాన స్ఫురించలేదు.

"వాడు నీ బేచ్ కుర్రాడా? ఏ వూరు మనది?" ప్రశ్నల పరంపర కురిపించాడు హెడ్.

సంగతేమిటో అర్థంగాక గుడ్లు తేలేసి బిక్కముఖం పెట్టాడు చంద్రం

"పద స్టేషన్‌కి...." హెడ్ వురిమి చూశాడు.

"ఏమిటండీ మీరనేది? నాకేం అర్థం కాలేదు." అన్నాడు తడి ఆరిపోతున్న గొంతుతో.

"అర్థం కావడం లేదా?...." అని పకపకా నవ్వి "ఇక్కడెందుకవుద్దీ? స్టేషన్‌కెళ్తే అవుద్ది. ఏం అర్థంగాకనే పది నోటిచ్చి ఆ కుర్రాడిని వదిలించావా?" అన్నాడు హెడ్.

చంద్రం బుర్ర అప్పుడు పనిచేసింది. "ఓహో(. ఈ కుర్రాడు.... ఆకుర్రాడు.." అనుకున్నాడు

"వాడెవడో నాకు తెలియదండీ. అందరూ కలిసి కొడుతుంటే జాలివేసి వదిలించాను అంతేగాని వాడెవడో ఎప్పుడూ చూళ్ళేదు...." అంటూ చిరునవ్వు నవ్వడానికి ప్రయత్నించాడు చంద్రం. కాని అది విఫలమై నోట్లోనే వుండిపోయింది.

"అవునుమరి జాలిగుండెవాడివిగదా! పోయిన జన్మలో శిబిచక్రవర్తివో, గాంధీవో అయ్యుంటావు." అని వికటంగా నవ్వాడు హెడ్.

చంద్రానికి చెమటలుపట్టాయి. పుణ్యానికి పోతే పాపం ఎదురైందంటారు. ఇదే కాబోలు అనుకున్నాడు.

"నిజమండీ. ఆ కుర్రాడికీ, నాకూ సంబంధంలేదండీ. కావాలంటే వెంకటాపురంలో కనుక్కోండి. నేను వెంకటస్వామిగారి అల్లుడ్ని పండక్కి వచ్చాను. ఏం తోచక సంతకి వచ్చాను. అంతే.... అంతే సార్!" అంటూ చెప్పిందే చెప్పాడు చంద్రం.

"అసంతా నాకెందుకయ్యా పిచ్చివాడా! స్టేషన్లో యస్. ఐ. గారికి చెప్పుకో. పద ముందు." చిరాకుపడుతూ అన్నాడు హెడ్.

హెడ్ గొంతు పిసికి పారేదామన్నంత కోపం వచ్చింది చంద్రానికి. రానంటే.! రానంటే చొక్కాపట్టుకొని లాక్కెళ్ళాడు స్టేషన్‌కి. పరువుపోతుంది. అత్తారింట్లో తెలిస్తే జీవితాంతం పరువుతీస్తూ వుంటారు.

ఏం చెయ్యాలో దేవుడా! ఈ గండం ఎట్లా గడవాలి దేవుడా!

చంద్రం చురుగ్గా ఆలోచించాడు.

ఏవుంది?

మామూలే. అంతే.... అంతే.... అంతకంటే మార్గంలేదు. తప్పదు నలుగురితో పాటు నారాయణా!

పది కాగితం హెడ్ చేతిలో పెట్టాడు.

అప్పటివరకూ పెద్దపులిలా గాండ్రించిన హెడ్ పిల్లిపిల్లలా మ్యావ్.... మ్యావ్ అన్నాడు.

"ఇంకెప్పుడూ ఇటువంటి చిక్కుల్లో పడకండి. నేను మంచివాణ్నికాబట్టి వదిలేస్తున్నా...."

బ్రతుకు జీవుడా అని వెంకటాపురం దారిపట్టాడు చంద్రం.

"ఛ.... ఛ.... ఎంత బుద్ధితక్కువైంది! ఇంకెప్పుడూ సంతకి రాకూడదు." అనుకుంటూ చెంపలు వాయించుకున్నాడు చంద్రం.

